01ATP10F_01ATP10F.qxd 10-11-2024 PM 11:21 Page 1



# మంత్రి సవితతో ఖాదీ బోర్డు చైర్మన్ చౌదరి భేటి

**అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి శాఖ మ ంత్రి ఎస్.సవితను నూతనంగా నియమితులైన ఏపి ఖాదీ, విలేజ్ బోర్డు చైర్మన్ కెకె చౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఖాదీ బోర్డు చైర్మన్‌గా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారాలోకేష్‌తోపాటు మంత్రి సవితకు ఆయన దన్యవాదాలు తెలియజేశారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కెకె చౌదరి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఖాదీ బోర్డు ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల గురించి ఇరువురు చర్చించారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

← మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 11 నవంబర్ 2024 | పేజీలు : 04


# పలు నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌లను నియమించిన వైయస్ షర్మిల

**- అనంతపురం అర్బన్‌కు దాదాగాంధీ**

**అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**



దాదాగాంధీ



డాక్టర్ శైలజానాథ్



వై.మధుసూధన్‌రెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం రాష్ట్రంలో 50 నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ తరపున ప్రకటన జారీ చేసింది. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా చేపట్టేందుకు ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న దాదాగాంధీకి ఇన్‌చార్ జ బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్న వై.మధుసూధన్‌రెడ్డికి ఉరవకొండ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్‌కు సింగనమల నియోజకవర్గం, గుంతకల్లు నియోజకవర్గంకు కావాలి ప్రభాకర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ వైఎస్.షర్మిలా ఆదేశాలు ఇచ్చారు. ఉమ్మడి అనంతపురం అనంతపురం జిల్లా మిగతా నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లు నియమించాల్సి ఉంది. అదే విధంగా రాయలసీమ జిల్లాలో పలు నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తరపున ఇన్‌చార్జ్‌లు నియమించడం విశేషం.

పులివెందులకు ఎం.ధ్రువ కుమార్‌రెడ్డి, కుప్పంకు ఎ.గోవిందరాజులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. కడప, కర్నూలు జిల్లాలో ఎక్కువగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను నియమించడం గమనించ దగ్గ విషయం.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

**- విజయవాడకు బయల్దేరిన ఎమ్మెల్యేలు - పలు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం సన్నాహాలు**

**అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర శాసనసభ సమావేశంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా న ఉంచి మైనార్టీ ఎమ్మెల్యేలు ఆదివారం సాయంత్రం ఇక్కడి నుంచి బయల్దేరి విజయవాడ వెళ్లారు. కొందరు రెండు రోజుల ముందుగానే అక్కడికి చేరుకున్నారు.

శాసన సమావేశాల సందర్భంగా తమకు అవకాశం వస్తే నియోజకవర్గ సమస్యలను వివిధ శాఖల మంత్రులు, సిఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలు ఆలోచనలో ఉన్నారు. ఎన్నికల్లో స్థానికంగా ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు, స్థానికంగా ప్రజలు ఎ దుర్కొంటున్న బర్నింగ్ సమస్యలను మంత్రులను, ఉన్నతాధికారులను విడిగా కలిసి సాధించుకోవాలని పలువురు ఎమ్మెల్యేలు ప్రతిపాదనతో విజయవాడకు బయల్దేరి వెళ్లారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలలో 13 స్తానాల్లో టిడిపి ఎమ్మెల్యేలు, ఒక స్థానంలో బిజెపి ఎమ్మెల్యే ఉన్నారు. ఇందులో భాగంగా ముగ్గురు మంత్రులు పయ్యావుల కేశవ్,సత్యకుమార్ యాదవ్, సవితమ్మలు కీలక శాఖలలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ప్రధాన సమస్యకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. నియోజకవర్గ సమస్యలతోపాటు జిల్లాకు సంబంధించి ముఖ్యమైన సమస్యల విషయంలో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు సమిష్టిగా ప్రయత్నించి సీఎం చంద్రబాబునాయుడును ఒప్పించేందుకు తగిన కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదాహరణకు హంద్రీనీవా పుజల స్రవంతి పథకంలో భాగంగా ప్రధాన కాలువ వెడల్పు చేసే విషయంలో గతంలో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఇందుకు భూసేకరణ సమస్య కూడా లేదు. కాలువ వెడల్పు చేస్తే కర్నూలు, అనంతపురం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు వచ్చినప్పుడు శ్రీశైలం నుంచి కృష్ణ జలాలు మల్యాల లిఫ్ట్ నుంచి హంద్రీనీవా కాలువకు ఎక్కువగా తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. అందులో భాగంగా మల్యాల లిఫ్ట్ వద్ద నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు హంద్రీనీవా కాలువ వెడల్పుకు ఏపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుకు జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే విధంగా జిల్లాకు సంబంధించి ఇతర పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు, కొత్త పరిశ్రమలు, రోడ్లు తదితర వాటికోసం ఎమ్మెల్యే గట్టిగా ప్రయత్నించాలి.

# సభ్యత్వం ఉన్న కార్యకర్తలే టీడీపీకి సుప్రిమ్

**- రూ.100 టీడీపీ సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద భీమా - మాజీ మంత్రి పల్లె**



కార్యకర్త సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

**నల్లమాడ నవంబర్ 10 ప్రభాతవార్త,**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తలే టీడీపికి సుప్రిమ్ అని పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం నల్లమాడలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలే రామచంద్ర నివాస ప్రాంగణం వద్ద టీడీపి సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కార్యకర్తతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సభ్యత్వం పొందిన వారికే పార్టీలో పదవులు లభిస్తాయని ఆయన పేర్కొ న్నారు. టీడీపీ సభ్యత్వం ఉంటే పార్టీలో గుర్తింపుతో పాటు ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 5లక్షలు ప్రమాద భీమా సౌకర్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.టీడీపీలో సభ్యత్వం ఉన్న వారికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్త కుటుంబానికి టీడీపీ రక్షణగా ఉంటుందన్నారు. ప్రమాదవ శాత్తు మరణిస్తే ప్రభుత్వం దహన సంస్కారాల కోసం రూ.10వేలు అందజేస్తుందన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని గుర్తింపు తెచ్చారని అదే పద్దతిలోనే నారాచంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కన్వీనర్ మైలేశివశంకర, మాజీ కనీ వ్వనర్ దొన్నికోట కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, మైనార్టీ నాయకులు సలాంఖాన్, బీసీ సెల్ నాయకులు బుట్టినాగభూషణంనాయుడు, చిట్టిబాల రాజారెడ్డి,కుటాలపల్లి శివారెడ్డి, రమణారెడ్డి, మహిళా కన్వీనర్ మణి, నరసింహులు, బయారెడ్డి, డీలర్లు మైలేశంకర, ప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, శివారెడ్డి, నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథరెడ్డి, అరవింద్‌బాబు, మహేంద్రనాయక్, గోపేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బాబును విమర్శించే స్థాయి ఉషాశ్రీకి లేదు

**- వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు**

**- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం..**

**- ఉషాశ్రీ వ్యాఖ్యలపై కందికుంట ఫైర్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, నవంబర్ 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి ఉషాశ్రీ చరణ్‌కు లేదని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కదిరి పర్యటనకు వచ్చిన ఉషాశ్రీ చరణ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కందికుంట ఫైర్ అయ్యారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన మ ఈడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా వైసిపి పార్టీ తరుపున ఎన్నికైన ఉషాశ్రీ చరణ్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హజతవు పలికారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో జగన్ అరాచక పాలన సాగించారని, ప్రజల్లోకి వె ళ్తే రాళ్లతో కొట్టేపరిస్థితి ఏర్పడిందన్నారు. మీ నాకునికి దమ్ముధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని అన్నారు. అసెంబ్లీకి రాకుండా పారిపోతున్న సైకో బ్యాచ్‌కు ప్రజాస్వామ్యంలో విలువలగురించి మాట్లాడే అర్హత వైఎస్‌ఆర్‌కు లేదన్నారు. ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తోందన్నారు. నియోజకవర్గంలో అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఉషాశ్రీ చరణ్ స్పష్టత తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పతకాలు అమలు చేయానలిచెప్పడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే మొదటి సంతకం మెగా డిఎస్సీ పై చేయడం, దీపావలి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మూడు నెలల పెన్షన్ బకాయిలతో కలిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 4వేలకు పెంచామని, మీ జగన్ మాదిరిగా పెన్షన్ పెంచుకుంటూ పోతున్నామని చెప్పలేదన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి తనకు తెలియదని అప్పటి ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డికి తెలియదని చెప్పలేదన్నారు.

ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. కదిరి నియోజకవర్గంలో ఇసుకకు సంబంధించి రూ.2 కోట్ల ఇసుకపై ఆరోపణలు చేయడం కాదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఉషాశ్రీచరణ్ చర్చకు వస్తే అధికారుల సమక్షంలోనే పూర్తి రికార్డులు చూపిస్తామన్నారు. ఉషాశ్రీ చరణ్ ఏ మి విద్యను అభ్యసించారో తనకు తెలియదు కానీ, క్రిషణ్టయన్ ఆస్తులపై అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలోనే ఆ పార్టీ నాయకులపై కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో కేసు నమోదైన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు తాను ఒక్కటే చెబుతున్నానని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే పోరాటం చేస్తే మంచిదని, ఉషాశ్రీ చరణ్ వైసీపీ కార్యకర్తలకు భయపడవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పోరాడటమే తప్పా ఎప్పుడూ అక్రమ కేసులకు భయపడలేదన్నారు. తాను పదేపదే మీడియా సమావేశాలు పెడుతున్నారని చెప్పారని, తాను చేసిన ప్రతి పనికి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందని, అందుకు మీడియా ద్వారానే తెలుపుతానన్నారు. వచ్చే రెండు ఏళ్లలో రాష్ట్రంలోనే కదిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేడమే లక్ష్యమని స్పష్టం చేశారు. సమావేశంలో కౌన్సిలర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

# నేడు అనంతలో గుత్తి టౌన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ జిలాన్ సీఈఓ తదితర బ్యాంకు అధికారులు

**అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నాలుగవ శాఖను అనంతపురంలో నేడు ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ జిలాని తెలిపారు. సెక్రెటరీ ప్రసాద్‌తో కలిసి అనంతపురంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ గుత్తి, గుత్తి ఆర్ఎస్, పామిడిలో మూడు శాఖలను నిర్వహిస్తోందని తెలిపారు. ఖాతాదారులకు మరింత దగ్గరగా ఉండేందుకు నాలుగవ శాఖ అనంతపురంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేడు జరిగే ప్రారంభోత్సవానికి మంత్రులు ఆంజినేయులు, పయ్యావుల కేశవ్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం ఇతర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటలకు స్తానిక ఓబుళదేవర్ నాగర్‌లోని, విద్యుత్ నగర్ సర్కిల్‌లో నూతన బ్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# మిస్టరీ కేసును ఛేధించిన పోలీసులు



ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు



మోహన్‌కుమార్ మృతదేహం, మృతుడు మోహన్‌కుమార్

**మడకశిర నవంబర్ 10 ప్రభాతవార్త**

మడకశిర మండలం కోడిగానపల్లి హంద్రీనీవా కెనాల్ వద్ద 12-1-2023 వతేదీన ఒక గుర్తు తెలియని సుమారు 50 నుండి 55 సంవత్సరాల వయస్సు గల మగవ్యక్తి శవం లభ్యమైన హత్య కేసును పోలీసులు ఛేదించినట్లు డిఎస్‌పి.వేంకటేశ్వర్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. డిఎస్‌పి తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం టుమకూరు జిల్లాకు చెందిన మోహన్‌కుమార్ అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్నాడని భార్య కవిత కుమారుడు కౌశిక్, హెచ్‌ఆర్.మోహన్‌ప్రసాద్ మరియు అక్తర్‌పాషాలు టుమకూరులోని ఇంట్లోనే హత్య చేసి కోడిగానిపల్లి వద్ద పడవేశారు. గత సంవత్సరంలో మిస్టరీగా మారిన హత్య కేసును మృతుడికి చుట్టిన డోర్ కర్టన్ ద్వారా పోలీసులు హత్య కేసును ఛేదించారు. శవానికి చుట్టిన డోర్ కర్టన్ పట్టుబడ్డ నిందితుల డోర్ కర్టన్ ఒకేలా ఉండడంతో పోలీసులు కూపిలాగిగా మొత్తం నిజాలు బయటపడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని టుమకూరు జిల్లాలో నివాసం ఉంటున్న మోహన్‌కుమార్ అతని భార్య కవితకు సంసార విషయంలో మనస్పర్థలు ఏరా ్పడ్డాయి. దీంతో కవిత తన కొడుకు కూతురును తీసుకొని ఇల్లు వదలి అదే ప్రాంతంలో వేరే చోట నివాసం ఏర్పరచుకొని హోటల్ నడుపుకొనుచుండేదని, కవితకు విద్యుత్‌శాఖలో జేఈగా పనిచేసే అక్తర్‌పాషా అనే వ్యక్తిలో అక్రమసంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకొన్న భర్త మోహన్‌కుమార్ కవితను దురా ్భషలాడడంతో విసుగు చెందిన కవిత ఆమె కుమారుడు కౌశిక్, అక్తర్‌పాషా,హోటల్‌లో పనిచేసే మోహన్‌ప్రసాద్ అను నలుగురు కలిసి పథకం పన్నారు. పథకం ప్రకారం కవిత భర్తకు ఫోన్ చేసి కూతురుకు ఆరోగ్యం సరిగా లేదని పిలిచి బిరియానిలో నిద్రమాత్రలు వేసి కలిపి తినిపించి రాత్రి పొద్దుపోయాక రోకలి బండకట్టెతో తలపై కొట్టి గోంతు కోసి హత్యచేశారు. మోహన్‌కుమార్‌ను హత్య చేసి శవాన్ని గుర్తుపట్టకుండా 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న మడకశిర ప్రాంతంలోని హంద్రీనీవా కెనాల్ ప్రక్కన పడవేశారు. శవానికి చుట్టిన డోర్ కర్టన్ ఆధారంగా పోలీసులు కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేశారు. హత్యకు వాడిన రోకలి బండ, కత్తి, కారును స్వాధీనం చేసుకొన్నారు. నలుగురు ముద్దాయిలను కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కేసును సవాల్‌గా తీసుకొన్న జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు మడకశిర సిఐ రాజ్‌కుమార్, గుడిబండ ఎస్సై మునిప్రతాప్ కేసును ఛేదించారు, జిల్లా ఎస్పీ రత్న డిఎస్‌పిను కేసును ఛేదించిన పోలీసులను అభినందించినట్లు తెలిపారు.

# శ్రవణామృతం శ్రీసత్యసాయి 'అఖండ'భజనామృతం



ప్రత్యేక అలంకరణతో సత్యసాయి మహాసమాధి

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన శ్రీసత్యసాయి 'అఖండ' భజన వైభంగా ఆదివారం సాయంత్రం 6;00గంటలకు ముగిసింది. సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్య ంలో ప్రతిసంవత్సరం కార్తిక మాసం రెండవ శనివారం సాయ ంత్రం 6;00 గంటల నుండి ఆదివారం సాయంత్రం 6;00 గంటల వరకు ప్రపంచ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగింది . ఈ కార్యక్రమంలో హర్యానా, చంఢీఘడ్ ,హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, కెరళ, మధ్యప్రదేశ్, మహ రాష్ట్ర.సౌత్‌ఆఫ్రికా, మారిషియస్, యుఎస్‌ఏ, డల్లాస్, కెనడా,అస్ట్రేలియా, న్యూజిల్యాండ్, సింగపూర్,స్పెయిన్ ,రష్యా,ఇండోనేషియా, నెపాల్, ఒడిస్సా, పంజాబ్, తెలంగాణా, సిక్కిం, చెన్నై,వెస్టబెంగాల్ సేవా సంస్థల వారు సాంకేతిక ప్రసార మాధ్యమాల ద్వారా పాల్గొని వారి గానామృతం వినిపించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి విద్యాసంస్థల నుండి అనంపురం,బృందావనం ,ప్రశాంతి నిలయం క్యాంపస్‌లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా రు. అన ంతరం మహామంగళ హారతితో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్ర మంలో వేలాది మంది సాయి భక్తులతో పాటు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



అఖండభజనలో వేలాదిగా పాల్గొన్న సాయిభక్తులు


యస్వీ డిగ్రీ కళాశాలలో రజతోత్సవం

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరిన జర్నలిస్టులు

గాయిత్రీ కాలనీలోని రెండిళ్లలో చోరీ

చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు - డిఎస్‌పి

ముస్లిం మైనార్టీ మత పెద్దలకు మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు

4 ➤

02ATP10_02ATP10.qxd 10-11-2024 PM 11:06 Page 1



## ఆలయ నిర్మాణానికి ఎంపి అంబికా లక్ష్మినారాయణ విరాళం

- ఎంపి నిధుల నుండి రూ.30 లక్షలు ఇస్తానని హామీ



కమిటీ సభ్యులకు విరాళం అందచేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**హిందూపురం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని గాంధీకూడలి వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మాణానికి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఆదివారం 2,01,116 రూపాయలను కమిటీ సభ్యులకు అందచేశారు. అదేవిధంగా ఎంపి నిధుల కింద ఆలయ నిర్మాణానికి 30 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపి అంబికా లక్ష్మినారాయణకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జెఇ వెంకటస్వామి, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను ఇప్పించండి



ఎంపి అంబికా లక్ష్మినారాయణను సన్మానిస్తున్న పట్టురీలర్లు

**హిందూపురం, నవంబర్ 10 ప్రభాతవార్త**

పట్టురీలర్లు రైతులకు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను ఇప్పించాలని ఆదివారం హిందూపురం పట్టురీలర్లు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణను కోరారు. ఈ సందర్భంగా ఎంపి స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తనవంతు సహకారం అందిస్తానని ఎంపిని కలిసిన రీలర్లకు హామీ ఇచ్చారు.

## ఘనంగా 7 మందెమ్మ వేడుకలు

- బొమ్మ లింగేశ్వరస్వామి ఉత్సవం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**అగళి, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామ సమీపంలో ప్రత్యేకమైన రెవెన్యూ గ్రామం వందలాది సంవత్సరాల క్రితం ఉండేది. రెవెన్యూ గ్రామంలో పవిత్ర క్షేత్రమైన అక్కకర దేవరపల్లి అనే గ్రామం ఉండేది. అక్కడ చెక్కలతో తయారు చేసిన వేలు మందెమ్మ విగ్రహాలతోపాటు బొమ్మేలింగేశ్వరస్వామిని ఘనంగా పూజించేవారు. ఆ గ్రామంలో అయ్యవార్లు ఉండేవారు కావున అక్కక్కర దేవరపల్లిగా మారింది. దాదాపు 800 సంవత్సరాల చరిత్ర ఈ పురాతన ఏడుమందమ్మ దేవాలయానికి ఉంది. దీంతోపాటు బొమ్మలింగేశ్వరస్వామి ఉత్సవాలను కూడా వేడుకగా జరుపుతున్నారు. ఆ దేవాలయం ఏర్పాటు చేసినప్పుడు ఊరు ఉండేది కాని, కాల క్రమంలో అక్కడ ఊరు లేక పాడుపడిపోయింది. అక్కడ నివశించే వారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. తమ పూర్వీకులు స్థాపించిన దేవాలయాన్ని పున:నిర్మించాలని కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ, తుమకూరు, బెంగుళూరులాంటి ప్రాంతాల్లో ఉన్నవారు పాతబడిన దేవాలయాన్ని పున:నిర్మించారు. మూడు రోజులపాటు ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నారు. రెండు రోజులుగా హోమాది కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. నూతన విగ్రహాల పున: ప్రతిష్ట కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి జలది, హోమం, పూజ, అన్నదానం, మహా మంగళ హారతిలను వేద పండితులు నిర్వహిస్తున్నారు.

## కరాటేలో గోరంట్ల విద్యార్థులు ప్రతిభ



విజేతలుగా నిలిచిన విద్యార్థులు

**గోరంట్ల, నవంబర్ 10 ప్రభాతవార్త**

జపాన్ షోటోకాన్ కరాటే వారి ఆధ్వర్యంలో గౌరీబిదనూరులో జరిగిన 6వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో రాజేష్‌కుమార్ మాస్టర్ ట్రైనింగ్‌లో శిక్షణ పొందిన గోరంట్ల గోన్సిరో కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇందులో భాగంగా కటా విభాగంలో లాస్యసాయి, తనూజాలు గోల్డ్‌మెడల్స్ సాధించారు. అలాగే సాయకార్తిక్, ఆకీబ్, యాఘవి, సూర్యతేజ్, శశాంక్, తన్విష్, వరుణ్‌తేజ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. కుమితే విభాగంలో లాస్యసాయి, వరుణ్‌తేజ్, సాయికార్తీక్, తన్విష్, శశాంక్‌లు సిల్వర్‌మెడల్స్ సాధించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులతో పాటు ఈ టోర్నమెంట్‌లో సీనియర్ ట్రైనర్స్ తోరణ దీక్ష, విష్ణుప్రియలతో పాటుగా తేజేష్, తరుణ్, హిరణ్మయి, శ్రీరామ్, చాత్విక్‌లు పాల్గొన్నారు.

## ఉమాశంకర్‌ను సన్మానించిన తెలుగుతమ్ముళ్లు

**గోరంట్ల, నవంబర్ 10 ప్రభాతవార్త**



ఉమాశంకర్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన గోరంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర నేత దేవరకొండ ఉమాశంకర్‌ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఉమాశంకర్ నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోయ వాల్మీకి కార్పోరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బెల్లాలచెరువు చంద్ర, మామిడికాయల హరిప్రసాద్‌లు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రాచీన ఆలయాలపై మరింత సాహిత్యం వెలుగులోకి తీసుకరావాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రాచీన ఆలయాల విశిష్టతను తెలపడం కోసం మరింత సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ గుండ్లూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. చరిత్రకారుడు మైనాస్వామి రాసిన ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని పుట్టపర్తిలో ఆదివారం సాయి ఆరామంలో ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తూ మైనాస్వామి చేస్తున్న కృషిని అనుసరిస్తున్న మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పరిశోధకులను కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని వేల ఆలయాలు ఉన్నాయని వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం అతి తక్కువగా లభ్యమవుతుందని, ప్రతి ఆలయంపై ఒక పుస్తకాన్ని తీసుకొని రావాలని దేవాదాయ శాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మైనాస్వామి మాట్లాడుతూ, బృహత్తర పర్యాటక వలయం అభివృద్ధిలో భాగంగా తాను ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని రాశానని తెలిపారు. పుట్టపర్తి ప్రాధాన్యతను భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవలను వివరిస్తూ మైనాస్వామి గతంలో రాసిన పుస్తకాన్ని పునర్ ముద్రించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ఆర్.కొండమరాజు కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, విహెచ్‌పి వేద వ్యాస్, కాంగ్రెస్ నాయకుడు కోట సత్యం, తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ, ఉపాధ్యాయులు జగదీష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వంగంపల్లి గోపి తదితరులు మైనాస్వామి పరిశోధనను కొనియాడారు.

## పార్టీ బలోపేతానికి కలసికట్టుగా కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీనాయకులు

**సత్యసాయి జిల్లా (వైద్యం), నవంబర్ 10 ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గం లోని 6 మండల లోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదివారం పుట్టపర్తి లోని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోటా సత్యనారాయణ కార్యాలయం వద్ద సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తూ రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలలోకి ఏ విధముగా తీసుకొని పోవాలి, పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం, ప్రస్తుత పాలక పార్టీలు చేస్తున్న కార్యక్రమాలపై ఎటువంటి చర్యలు చేపట్టాలి అన్న విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాద్రి, గౌస్ బాషా, బెల్లంనజీర్, షామీర్, ఓబులెసు, లక్ష్మినారాయణ, మోహన తదితరులు పాల్గొన్నారు.

## భర్త మందలించాడని భార్య ఆత్మహత్యాయత్నం

**గోరంట్ల, నవంబర్ 10 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం బూదిలి గ్రామానికి చెందిన నారాయణ భార్య సమత ఆదివారం కుటుంబగొడవల కారణంగా వాస్మాల్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను చికిత్స నిమిత్తం గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురంకు తరలించారు. వివరాలు ఇలా వున్నాయి. బూదిలి గ్రామంలో నారాయణ, సమత దంపతులు నివాసం వుంటున్నారు. అయితే కుటుంబ గొడవల్లో భాగంగా ఆదివారం భర్త నారాయణ భార్య సమతతో ఇంటి విషయంలో వాగ్వాదం చేసుకున్నారు. దీంతో మనస్థాపానికి గురైన సమత వాస్మాల్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని సమాచారం. ఈ సంఘటనపై పోలీసుల విచారణలో వాస్తవ విషయాలు తెలియాల్సి వుంది.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సమత

## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవ వేడుకలు



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండలంలోని పేలుబండ గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి అర్చకులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం మహిళలు కలశాలతో స్వామివారి ఫోటోతో గ్రామం నుండి సమీప చెరువు వద్దకు మేళతాళాలతో వెళ్లి గంగాపూజ నిర్వహించారు. అక్కడ విచ్చేసిన భక్తులకు వాల్మీకి సేవా సంఘం యువకనాయకుల ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో వాల్మీకి కులస్తులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం వచ్చిన భక్తులకు పేలుబండ వాల్మీకి సేవా యువక సంఘం వారు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. తదనంతరం ఉత్సవ వాల్మీకి మహర్షి ఫోటోను ట్రాక్టర్‌లో వుంచి భక్తుల నడుమ పాటలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

## ఎన్‌డి సోలార్ సిస్టమ్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**అమరాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో హెచ్‌బి పెట్రోల్ బంకు సమీపంలో వున్న ఎన్‌డి సోలార్ సిస్టమ్ కార్యాలయంలో కస్టమర్లకు సోలార్ సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు హలుకూరు చిక్కన్నగారి రేవన్న తెలిపారు. ఇందులో అన్ని రకాల సోలార్ సిస్టంలో సోలార్, గీజర్, వాటర్ ఫిల్టర్, తదితర యంత్రాల పరికరాలను అందిస్తామని వాటితో పాటు కొత్త కనెక్షన్లు ఇవ్వడంతో పాటు సోలార్ సర్వీస్ చేయడం జరుగుతుందన్నారు. మరమ్మతు పనుల్లో సోలార్ ట్యూబ్ పగిలితే కొత్త కనెక్షన్ ఇవ్వడం ఇవ్వడంతో పాటు సోలార్ సర్వీస్ కూడా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు 9100586163కు సంప్రదించాలని ఆయన కోరారు.

## భద్రత సూచనలు పాటించండి.

- సురక్షితంగా గమ్యం చేరండి. ఎస్సై వెంకటేశ్వర్లు



ప్రయాణికులకు సూచనలు ఇస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

**పెనుకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త:**

రోడ్డు భద్రత సూచనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ప్రయాణికులకు, వాహన చోదకులకు ఎస్సై వెంకటేశ్వర్లు సూచనలు చేశారు. ఆదివారం పలు రహదారులలో రోడ్డు భద్రత సూచనలు తెలియజేసి ఫ్లెక్సీలను ఆయన సిబ్బందితో కలిసి పలు చోట్ల ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో వెళ్తున్న ప్రయాణికులను నిలిపి రోడ్డు భద్రత అంశాలపై చర్చించారు. హెల్మెంట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులను వాహనాలలో ఎక్కించుకోరాదన్నారు. ప్రాణం విలువ గురించి వివరించారు. అతివేగం, మద్యపానం సేవించడం ప్రమాదాలకు మూల కారణమన్నారు.

## మావటూరులో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



మాజీ సర్పంచ్ గోపాల ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకుంటున్న కార్యకర్తలు

**పెనుకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పంచాయితీ కేంద్రమైన మావటూరు గ్రామంలో గత రెండు రోజులుగా తెలుగుదేశం పార్టీ క్రియసీల సభ్యత్వ కార్యక్రమం ఊపందుకుంది. ఆదివారం మాజీ సర్పంచ్ గోపాల్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం వేగంగా పుంచుకుంది. రెండు రోజుల్లో 250మంది కార్యకర్తలు సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ పరిశీలించిన తహసీల్దార్



పోలింగ్ బూతుల పరిశీలిస్తున్న తహసీల్దార్ రవికుమార్.

**నల్లచెరువు, నవంబర్ 10 ప్రభాతవార్త:**

నల్లచెరువు మండల పరిధిలోని పలు గ్రామాలలో పోలింగ్ బూతులను పర్యటిస్తూ ఆదివారం సంజీవపల్లి పెద్ద ఎల్లంపల్లి నల్లచెరువు నందు పోలింగ్ బూత్లను పరిశీలన చేసి గ్రామ ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఓటర్ సభ్యత్వ నమోదు చేర్పులు, మార్పులు సవరణ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ హనుమంతు, ఆర్ఐ లక్ష్మీదేవి, విఆర్ఓ శ్రీనివాసులు, సిబ్బంది లక్ష్మీపతి పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



నాగరత్నమ్మ ఫైల్‌ఫోటో

**డి.హీరేహాళ్, నవంబర్ 10 ప్రభాతవార్త**

వివాహిత మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన వివాహిత నాగరత్నమ్మ (28) శనివారం రాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు భర్త శ్రీరాములు, అత్త రేణుకమ్మ, మరిది గవిసిద్దలు వేధించేవారని, వారి వేధింపులకు తట్టుకోలేక తన కూతురు ఆత్మహత్య చేసుకుందని, తండ్రి తిప్పయ్య ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## నామినేట్ పోస్టులలో శ్రీ సత్యసాయి జిల్లాకు దక్కని చోటు

- నిరాశకు గురైన ఆశావాహులు

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 10, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత నామినేట్ పోస్టుల భర్తీ జాబితాలో శ్రీ సత్యసాయి జిల్లాకు చోటు దక్కలేదు. మొదటి, రెండు విడతల జాబితా కూడా నామినేట్ పోస్టులు దక్కకపోవడంతో జిల్లాలోని ఆశవాహులలో నిరాశ నిస్పృహలకు లోనయ్యారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన ఉమ్మడి పార్టీ అధ్యక్షుడు టి.సి.వరుణ్ కు మాత్రమే నియామకం జరిగింది. జిల్లాలో పుడా, వక్ఫ్ బోర్డు, దేవాలయ శాఖ తదితర శాఖల బెర్తులలో చోటు దొరుకుతుందని ఆశపడ్డ తెలుగు తమ్ముళ్లు భంగపడ్డారు. ముఖ్యంగా క్యాబినెట్ ర్యాంకు గల పుడా చైర్మన్ పదవికి పలువురు టిడిపి నాయకులు పోటీ పడుతున్నారు. పుడా పరిధి పెరగడం, ఎమ్మెల్యే తరువాత అంతటి హోదా ఉండడంతో పలువురు నాయకులు తమ వంతు తీవ్ర ప్రయత్నాలు చేసుకుంటున్నారు. పదవిపై రామ లక్ష్మణ్ లలో ఒకరైన లక్ష్మీపతి, పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, యువ నాయకుడు ఊరు వాకిలి సురేష్ నాయుడు, పుడా పదవి రేసులో ఉన్నారు. వీరందరూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి తమ బయోడేటాతో పాటు ఇతర నాయకుల పరపతి కోసం పోటీ పడుతున్నారు. అలాగే ఇతర పోస్టులపై పార్టీలో మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, మున్సిపాలిటీ టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి తదితరులు ఇంకా ఆశతో ఉన్నారు. ఎవరి వంతు వారి ప్రయత్నాలు చేస్తున్న ఎవరికి అదృష్టం వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## భీమా ఐదు లక్షలకు భీమా

**అగళి, నవంబర్ 10 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ 100 రూపాయలకు కార్యకర్తలకు భీమా చేస్తోంది. ప్రమాద వశాత్తు సభ్యత్వం తీసుకున్న వారు మృతి చెందితే రూ.5 లక్షల భీమా వర్తిస్తుందని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. సహజ మరణానికి 10వేలు మట్టి కర్చులకు సాయం చేస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ దేశంలోనే వినూత్నంగా ఈ భీమా పథకాన్ని ప్రవేశ పెట్టింది. కేవలం 100 రూపాయలు చెల్లిస్తే 5 లక్షల వరకు భీమా ఉంటుంది. అందుకే సభ్యులు ఎగబడి సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో సభ్యులు చేసిన సభ్యత్వాన్ని రెన్యూవల్ కూడా చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సోషల్ మీడియా కార్యకర్త పిచ్చుక ఆంజినేయులును పరామర్శించిన జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్



సోషల్ మీడియా కార్యకర్త పిచిక ఆంజినేయులు నివాసం నందు పరామర్శిస్తున్న వైయస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్.

**నల్లచెరువు, నవంబర్ 10 ప్రభాతవార్త**

నల్లచెరువు మండలంలోని వైయస్ఆర్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త ఆంజినేయులు ఒక పోస్ట్ పెట్టడంతో ఈ నెల 6వ తేదీన అక్రమంగా అరెస్టు చేయడంతో వైయస్ఆర్ పార్టీ నాయకుల అండతో 7వ తేదీన విడుదల కావడతో పిచ్చుక ఆంజినేయులు కుటుంబాన్ని పరామర్శించడానికి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ ఆదివారం వైయస్ఆర్ పార్టీ సోషల్ మీడియా పిచ్చుక ఆంజినేయులు, కే.పూలకుంట స్వగ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి మీ కుటుంబానికి పార్టీ అండ దండలు ఉంటుందని అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని ఆమె ఓదార్చారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషా, నియోజకవర్గం సమన్వయకర్త మాక్బూల్ బాషా, సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర బాస్కర్‌రెడ్డి, ధశరథ రామానాయుడు, శ్రీధర్‌రెడ్డి, పసుపులేటి హరి, అల్లాపల్లి రామాంజి, పోలీస్ రెడ్డెప్ప, ప్రజలు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్ మృతి నివాళులు అర్పించిన రఘువీరారెడ్డి



మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న రఘువీరారెడ్డి

**గుడిబండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కూగేరనపాళ్యం గ్రామానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ రమేష్(55) శనివారం మ ృతి చెందాడు. ఈయన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండలంలో ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించేవారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న మ ఆజీ మంత్రి రఘువీరారెడ్డి, అనంతపురం డ్వామా పిడి సలీం బాషా, వైకాపా సమన్వయ కర్త ఈరలక్కప్ప, మృతుడు రమేష్‌కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్, కళ్యాణదుర్గం ఎపిడి రమేష్‌నాయక్, ఎపిడి అసిస్టెంట్ దేవరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, బూదిపల్లి నాగభూషణ్, శెట్టూరు ఏపిఓ నీరజ, ఈసి లక్ష్మానాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు దాస్, కాచికుంట, వెంకటేష్, శ్రీనాథ్, శ్రీనివాసులు, తిరుమల గౌడ్, లోకేష్, సతీష్, శేషు, తదితర టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొని నివాళులు అర్పించారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యం




వైద్య శిబిరం నిర్వహకులను సన్మానిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త**

పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యం అని అధ్యక్షులు బి.జయసింహా, కార్యదర్శి డి.నాగభూషణ, కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, క్యాంపు చైర్మన్ గట్టు హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా)లో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిభిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ వివిధ రూపాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవలను అందిస్తూ పేద ప్రజల మన్ననలను పొందుతుండడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. అంతేకాకుండా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూడా నడుస్తోందని తెలిపారు. ఈ కంటి ఆపరేషన్ల వైద్య శిభిరం రోటరీ క్లబ్ శంకర్ కంటి ఆసుపత్రి–బెంగుళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ–శ్రీ సత్యసాయి జిల్లా వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిభిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ, కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి, జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గోరకాటి ప్రమీళమ్మ, గోరకాటి రఘునాథరెడ్డి వ్యవహరించడం పట్ల క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిభిరానికి వచ్చిన పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి పేదవానికి ఉచిత వైద్యం, ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, సౌకర్యం, ఉచిత అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిభిరంలో 145 మంది క ంటి రోగులు పాల్గొనగా అందులో 96 మందికి ఆపరేషన్‌కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. నేటి ఈ శిభిరానికి విశేష స్పందన రావడం పట్ల అందరికీ రోటరీ క్లబ్ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలా నేత్రదానం చేస్తే రెండు జీవితాలలో వెలుగులు నింపుతారని తెలిపారు. అనంతపురం డాక్టర్ రాధికతోపాటు దాతలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పల్స్‌పోలియో చైర్మన్ రత్నశేఖర్‌రెడ్డి, రమేష్‌బాబు, శివయ్య, కొండయ్య, శ్రీనివాసుల రెడ్డి, బండారు వెంకటచలం, మనోహర్ గుప్తా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వరసిద్ది వినాయక ధ్వజ స్తంభ మహోత్సవం

**బెలుగుప్ప, నవంబర్ 10 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో వెలసిన శ్రీ వరసిద్ద వినాయక దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఉదయం మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగ సరన్మోహన్ అమృతాస్త్రాలతో స్వామివారికి అష్ట ద్రవ్య మహాగణపతి హోమం వాస్తు పూజ ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం గ్రామంలో ఎలాంటి పీడ జరగకుండా మంచి జరిగేందుకు భార్య భర్తల జంటలతో వాస్తు బాలి వాస్తు హక్షమం మలయాళ పండితులు చేత హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే సాయంత్రం శ్రీ వరసిద్ద వినాయక దేవస్థానం ప్రాణంగం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మలయాళ వేద పండితులు శ్రీ పంచాంగం రాంబాబు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

03ATP10_03ATP10.qxd 10-11-2024 PM 11:26 Page 1



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## - గతం జ్ఞాపకాలు స్మరించుకుంటూ ఉల్లాసంగా. ఉత్సాహంగా

ఓబుళదేవరచెరువు, నవంబర్ 10, ప్రభాతవార్త : ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మండలం లోని మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా గడిపారు. వివిధ ప్రాంతాల లో సిర్థపడిన వారంతా ఒకే చోటుకు చేరుకుని ఆప్యాయంగా పలుకరిం చుకున్నారు. ఎవరెవరు ఏ రంగాల్లో స్థిరపడ్డారో వారి యొక్క జీవనవిధానాలు కుటుంబ విశేషాలు గురించి వివరించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని నిక్‌నేమ్‌లతో పిలుచుకుని ఉబ్బితబ్బిబ్బు అయ్యారు. గతం నాటి తీపి జ్ఞాప కాలను స్మరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులు సురేష్‌బాబు, శకుం తల, వనజ, సుల్తానా, నీలకంఠారెడ్డి, చంద్రశేఖర్‌లను ఆహ్వానించారు. 17 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు ఆనందంతో మునిగిపో యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఎవరూ దొం గిలించలేనిది విజ్ఞానం అన్నా రు. మీ విజ్ఞానం సమా జానికి ఉపయోగపడినప్పుడే మీ చదు వుకు, మీకు విద్యను బోధిం చిన తమకు సార్థకత చేకూ రుతుందన్నారు. సమాజంలో తమవంతుగా సహాయ సహకా రాలు అందిస్తూ చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసు కురావాలని అకాం క్షించారు. అదే విధంగా మీరు మీ కుటుంబ సభ్యులు అష్టైశ్వర్యాలతో, ఆయుర్ ఆరో గ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనం తరం గురువులను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



అపూర్వ సమ్మేళనంలో అపురూప చిత్రం

# పోలీసు అధికారి మనసు కరిగింది

## - మతిస్థిమితంలేని వృద్ధురాలికి అండగా నిలిచి ఆశ్రయం చూపిన వైనం

తాడిపత్రిటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

మతిస్థిమితం కోల్పోయి ఎవరూ అక్కున చేర్చుకుని కడుపు నింపే దిక్కులేని ఓ వృద్ధురాలికి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఓ స్థిరమైన భరోసా కల్పించారు. దిక్కుమొక్కు లేకుండా రోడ్డుపై ఎండ, వాన, గాలి అనుకోకుండా అచేతనంగా వున్న ఆ వృద్ధురాలి దీనావస్థను చూసి సిఐ చలించిపోయారు. ఏదో ఒక రూపంలో వృద్ధురాలిని ఆదుకోవాలని ఆలోచించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. కడప రహదారిలోని వంగనూరురోడ్డులో మతిస్థిమితం లేని ఓ వృద్ధురాలిని సిఐ గమనించారు. ఆమె వివరాల కోసం ప్రయత్నించినా తన ఊరు ఏది తన వాళ్లు ఎక్కడున్నారో అనే సమాచారాన్ని ఇవ్వని పరిస్థితిలో ఆమె వుంది. ఆమెకు సంబంధించిన ఆధార్‌కార్డు లాంటివి ఏమైనా లభిస్తాయో అని అన్ని విధాలుగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మానవతా హృదయంతో బాధ్యతగా సదరు బాధిత వృద్ధురాలిని అక్కన్నపల్లిలోని ఝాన్సీ వృద్ధాశ్రమంలో అప్పగించి ఆమెను జాగ్రత్తగాచూసుకోవాలని సూచించారు. ఇందుకు స్పందించిన వృద్ధాశ్రమం నిర్వాహకులు ఇలాంటి వారికి ప్రత్యేకంగా వసతి కల్పించి చక్కగా చూసుకుంటామని సిఐకి తెలిపారు. ఆ వృద్ధురాలి పట్ల బాధ్యతతో స్పందించిన సిఐ శివగంగాధర్‌రెడ్డిని ప్రజలు అభినందిస్తున్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న సిఐ

## మాడిపోయిన బీర పంటను పరిశీలించిన అధికారులు

అనంతపురం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామంలోని రైతులు రాజేంద్ర, గంగశేఖ ర్‌రెడ్డిలు ఇద్దరు కలసి 2ఎకరాల 50 సెం ట్లలో బీర పంటను సాగుచేశారు. వారు సాగు చేసి బీర పంటకు డాని మరి యు బూడిద తెగులు రావడంతో వాటీ నివా రణ కోసం రుద్రంపేట పంచాయితీలో గల ఎరువుల దుకాణం వారిని సంప్ర దించి వారి సూచనల మేరకు ఎక్స్‌ల్లార్, జ ంగామైన్ మరియు క్లీఫ్‌ను కలిసి పిచికారి చేయడంతో వారు వేసిన బీర పంట అంత మాడి పోవడంతో రైతులు వారికి జరిగిన దానిపై మండల అధికారులకు పిర్యాధు చేయడంతో వారి ఫిర్యాధులు మేరకు ఉద్యాన అధికారి నెట్టీకం టయ్య, ఉద్యాన విస్తరణ అధికారి రామాం జనేయులు, వ్యవసాయశాఖ విస్తరణ అధికారి మురళి కృష్ణ, ఉద్యాన సహాయ కుడు దేవేంద్ర లు ఆదివారం కక్కలపల్లి గ్రామంలోని రైతులు వేసిన బీర పంటను పరశీలించాగా బీర పంట అంత మాడిపోవడాని గుర్తించి మాడి పోయిన పంట వివరాలను పైఅధికారుల దృష్టికి తీసుకపవడం జరుగు తుందన్నారు.



మాడిపోయిన బీర పంటను పరిశీలిస్తున్న అధికారులు.

## ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

### - ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో చాలా సార్లు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మాల సోదరులకు కేటాయించడం చా లా సంతోషకరమని, అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో ఈ సారి ఎస్సీ కమిషన్ పదవిని మాదిగలకు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బం డారు కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. ఆదివారం ఆయ న పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు మాదిగ సోదరులు కీలక పాత్ర పోషించి, చంద్రబాబు నాయుడు విజయంలో భాగ స్తుల య్యారని, కావున మాదిగలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మాదిగలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.



బండారు కుళ్లాయప్ప

## సునీతమ్మ కాలనీలో జెండా కట్ట ఏర్పాటు.

అనంతపురం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నం పల్లి గ్రామ పంచాయితీలోని సునీతమ్మ కాలనీలో గ్రామ సర్ప ంచ్ శివశంకర్ టిడిపి నాయకులు నారాయ ణస్వా మి, కోండయ్య, వెంకట్ చౌదరి, వెంకట రాము డు, రమణలతో కలసి జెండా కట్టను ఏర్పాటు చేసి తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్ర మంలో పంచా యితీలోని టిడిపి కార్యకర్తలు, కాలనీలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జెండా కట్ట ఏర్పాటు చేస్తున్న దృశ్యం.

## ఇసుక అక్రమంగా తరలిస్తేకఠిన చర్యలు

### - శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర హెచ్చరించారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో ఉన్న కల్లుమడి, తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, ఇరువెందుల, సలకం చెరువు, ఉల్లికల్లు, ఉల్లికంటి పల్లి, కూతలేరు పరివాహక ప్రాం తాల్లో ఉన్న పెరవలి, పెద్ద జలాలపురం, చీలేపల్లి, జులా కాలువ గ్రామ ప్రజలకు తెలియజేయడంపై అధికారుల ఆదేశాల మేరకు మండల తహశీల్దార్, శింగన మల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆదేశాల మేరకు ఇది 24 గంటలు గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు పర్యవేక్షణలో ఉంటారని ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించాలని చూస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఎస్ఐ శరత్ చంద్ర

## అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం వందేమాతరం టీమ్.

తనకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త:

తనకల్లు మండలం రత్నేనా యక్ తండా కి చెందిన రాజునా యక్ భార్య యశోద(40)అనే ఆమె తీవ్ర మానసిక అనారోగ్య ంతో బాధపడుతున్న విషయం వందేమాతరం టిమ్ దృష్టికి రావడంతో వారికి వందేమాతరం టీమ్ సభ్యుడు కొండ్ల రమేష్ స్పందించి వందేమాతరం టీమ్ తరుపున ఆమె కుటుంబానికి ఆర్థిక పరిస్థితి మరియు హాస్పెటల్ ఖర్చులకు గాను రూ.11,500ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందేమాతరం టీమ్ సభ్యులు బాగేపల్లి అశోక్, నవీను తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న బాగేపల్లి అశోక్

## ఎస్ఐ మహ్మద్ గౌస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవిరాజ్




ఎస్ఐ మహ్మద్‌గౌస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండల ఎస్ఐ మ హ్మద్ గౌస్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ డి.రవిరాజ్, ఎస్ఐ మహ్మద్‌గౌస్‌ని కలిసి పూల బొకేను అందించి శాలువాతో సత్కరించారు. ఆయనతోపాటు నాయకులు మిట్టా రాజా, ఎమా ర్పిఎస్ నాయకులు కదిరప్ప, ముకుం దాపు రం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి నాయకులు కుళ్లాయప్ప, ఎం ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సుద ర్శన్, వడియం పేట ఆంజినేయులు, జమ్మ లదిన్నె నాగరాజు, దేవ, ఆదెన్న, ఓబుళపతి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలి

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమగట్ట నాగేంద్రకుమార్ డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న 104 ఉద్యోగులు, సిఐటియు నాయకులు

అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా 104 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నేడు ఆదివారం అనంతపురం కలెక్టరేట్ వద్ద ఏపి 104 మొబైల్ మెడికల్ యూనియన్‌జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచారు. ఈ ధర్నాకు 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమఘట్ట నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షులు ఎం. నాగమణిలు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్త పిలుపులోభాగంగా అనంత పురం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవ చేస్తూ.. 104 ఎంఎంయు ఎంప్లాయీస్ గత 16 సంవ త్సరాల నుంచి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సేవలు అంది స్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎం. నాగమణి, నాగేంద్రకుమార్, రామాంజినేయులు, ఇర్ఫాన్ 104 అధ్య క్షులు శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి కిషోర్ బాబు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సింహ్, ప్రవీణ్, మానస షబానా, శ్రావణి సుధారాణి విజయలక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు

నంబులపూలకుంట, నవంబర్ 10 ప్రభాతవార్త

నంబుల పూలకుంట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద కదిరి రాయచోటి ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి తీవ్ర అసౌకర్యంగా తయారైంది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి గమనించిన బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు బాబ్జాన్, మండల నాయకులు రామ్మోహన్, మండల ఎస్ఐ వలిబాషా గుంతలలో మట్టి తొల గించి జేసిబితో చదును చేయించారు. దీంతో వాహనదారులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.




## కోవిడ్ 19 మందుల కొనుగోళ్ల అక్రమాలకు పాల్పడిన యడ్యూరప్పను బిజెపి నాయకత్వం నుంచి తొలగించాలి :మంత్రి ప్రియాంక్ ఖర్గే డిమాండ్

బెంగళూరు, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి : కోవిడ్ 19 మహమ్మారి సమయం లో కర్ణాటకలో పౌరుల్ని రక్షించే పేరిట యడ్యూరప్ప సర్కారు జరిపిన కోవిడ్ మందుల కొన ుగోళ్ల అక్రమాలకు నైతికబా ధ్యత వహించి కేంద్ర బిజెపి నాయకత్వ ం వెంటనే యడ్యూరప్పను పార్టీ అన్ని పదవుల నుంచి తొలగిం చాలని ఆర్టీపిఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం బెంగ ళూరు కెపిసిసి కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కోవిడ్ అక్రమాల గురించి కర్ణాట కలో రాద్ధాంతం జరిగినా కూడా ప్రధాని యడ్యూరప్ప సర్కారు పట్ల దివ్యని ర్లక్ష్యం ప్రదర్శించారని ఆరోపించారు. కరోనా కాలంలో జరిగిన అక్రమాల గురించి జస్టిస్ జాన్‌మైకేల్ కున్హా కమిషన్ నివేదిక వివరాలను ఆధారాలతో సహా మంత్రి ప్రకటించారు. కరోనా సమయంలో యడ్యూరప్ప సర్కారు చైనాకు చెందిన కంపెనీనుంచి కేవలం రెండు రోజుల్లో 12లక్షలు పిపిఇ కిట్స్‌ను అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేశారు. 650రూపాయలకు లభించే పిపిఇ కిట్స్‌ను ఒక్కోదానికి 2117రూపాయల ధర చెల్లించి కొనుగోలు చేశారు. అస్సలు ధరకంటే మూడురెట్లు ఎక్కువ ధరలకు కొని సర్కారు ఖజానాకు నష్టం తెచ్చారు. ఈ పిపిఇ కిట్ల కొనుగోళ్ల లోనే 700కోట్ల రూపాయలు చేతు లు మారాయని కున్హా కమిషన్ ఆరోపించారు. చవకధరలకు అందుబాటులో ఉన్న కంపెనీ నుంచి మందులు కొనుగోలు చేయకుండా విదేశీ కంపెనీ నుంచి అధికధరలకు మందులు కొన్నారని ఆరోపించారు. చైనా కు చెందిన బిగ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ, డిహెచ్‌బి ఫార్మాస్యూటికల్స్ కంపెనీల నుంచి మందుల ధరల జాబితాను తెప్పించాలని యడ్యూరప్ప సర్కారు అదే ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. విదేశీకంపెనీల నుంచి కొన్న పిపిఇ కిట్లు కంటే మెరుగైన పరికరాలు అందుబాటులో ఉన్నా కూడా చైనా కంపెనీల నుంచే అధిక ధరలతో పరికరాలు కొనుగోలు చేయటం వెనుక మతలబు ఏంటని మంత్రి ప్రశ్నించారు. యడ్యూరప్ప, బి.శ్రీరాములు నేరుగా కోవిడ్ మందుల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. యడ్యూరప్ప అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆయన్ని పార్టీకు చెందిన అన్ని పదవుల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఐటీబీటి గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రి ప్రియాంక్ ఖర్గే.

## మండ్య వీసి కాలువలో కొట్టుకుపోయి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి :

మండ్య, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి : మండ్య జిల్లాలో ఆదివారం జరిగిన ప్రమాదంలో ఒక విద్యార్థి కాలువలో పడి కొట్టుకుపోయి మృతి చెం దాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండ్య తాలూకా యలి యూరు సమీపంలో యశ్వంత్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఆదివారం అక్కడి విశ్వేశ్వ రయ్య కెనాల్‌లో ఈత కొట్టేందుకు దిగితే కాలువలో నీటి ప్రవాహం జోరుగా ఉండటంతో విద్యార్థి కాలువలో కొట్టుకుపోయి మృతి చెందాడు. వీసి కెనాల్‌లో విద్యార్థి మునిగి చనిపోయాడన్న సమాచారం తెలుసుకున్న పోలీ సులు యశ్వంత్ మృతదేహం కోసం కాలువనీటిని నిలిపివేసి గాలించారు . చివరకు లాళనకెరె గ్రామం వద్ద విద్యార్థి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## సిద్ధరామయ్య డిసెంబర్ వరకే సిఎం : కేంద్రమంత్రి వి.సోమణ్ణ జోస్యం

చెన్నపట్టణ ( రామనగర జిల్లా ), నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటక సిఎం సిద్దరామయ్య డిసెంబర్ వరకే సిఎంగా ఉంటారని ఆ తరువాత ఆయన గద్దె నుంచి దిగిపోతారని కేంద్రమంత్రి వి.సోమణ్ణ జోస్యం చెప్పారు. ఆయన ఆదివారం రామనగర జిల్లా చెన్నపట్టణ విధా నసభ ఉప ఎన్నికల్లో ఎన్డియే అభ్యర్థి నిఖిల్ కుమారస్వామి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కర్ణాటక మూడు సీట్ల ఉప ఎన్నికల తరువాత సిద్దరామయ్య సిఎం కుర్చీకు ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. కాంగ్రెస్ సర్కారు తప్పిదాల వలన దేశంలో ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీఓటమి చెంది బిజెపి గెలుస్తుందన్నారు. సిద్దరామయ్యకు సొంతపార్టీలోనే శత్రువులు ఉన్నా రు. ఆయన్ని ఆపార్టీ వారే సిఎం కుర్చీ నుంచి దించివేస్తారని అన్నారు. మూడు సీట్ల ఉప ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది. బిజెపి గెలుపుతో సిద్దరా మయ్య సిఎం కుర్చీ నుంచి దిగే సమయం దగ్గరపడుతుందని చెప్పారు. కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేస్తోంది. గ్యారంటీ పథకాల పేరిట పేదలను తప్పుదారిలోనికి లాగుతోందని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే గెలుస్తుందని మంత్రి చెప్పారు.



కేంద్రమంత్రి వి.సోమణ్ణ.

## మోదీ ఆదేశాల మేరకు మూడు రాజ్యాల ఎన్నికల కోసం ఉక్కుకంపెనీల గురించి వెయ్యి కోట్లు వసూలు చేసిన కుమారస్వామి :

చెన్నపట్టణ (రామనగరజిల్లా ), నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి : గోవా మహారాష్ట్ర జార్ఖండ్ ఎన్నికల కోసం ప్రధాని మోదీ ఆదేశాల మేరకు కేంద్ర ఉక్కుమంత్రి కుమారస్వామి దేశం లో పెద్దపెద్ద ఉక్కు కంపెనీల నుంచి వెయ్యికోట్ల రూపాయల నిధులు వసూలు చేశారని కర్ణాటక మంత్రి మండ్యజిలాన్ల ఇన్‌ఛార్జీ మంత్రి ఎన్.చెలు వరాయస్వామి ఆరోపించారు. ఆయన ఆదివారం చెన్నపట్టణ విధానసభ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉక్కుమంత్రి పెద్దపెద్ద ఉక్కు కంపె నీలను బెదిరించి అక్రమంగా వెయ్యికోట్ల నిధులు సేకరించారు. ఈనిధులతోనే చెన్నపట్టణ ఉప ఎన్నికల్లో తన కుమారుడిని గెలిపించుకునేందుకు డబ్బు వెదజల్లుతున్నారని ఆరోపించారు. ఒకలెక్క ప్రకారం ఇలా 3వేలకోట్ల రూపా యలు సేకరించారని కుమారస్వామి అనుచరులు సమాచారం అందిం చారన్నారు. మోదీ గత లోక్‌సభ ఎన్నికల కోసం వివిధబడా కంపెనీల నుంచి 1781కోట్ల రూపాయలను ఎన్నికల బాండ్ల పేరిట సేకరించారు. కుమారస్వామి ఎన్నికల కోసం అక్రమంగా సేకరించిని నిధుల గురించి ఇడి సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలమంత్రిగా కుమా రస్వామి తన పలుకుబడి ఉపయోగించి అక్రమంగా నిధులు వసూలుచేసి బిజెపి నేతలకు అందించారని ఆరోపించారు. కుమారస్వామి అక్రమాల గురించి సమగ్రమైన దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.



.వ్యవసాయశాఖ మంత్రి ఎన్.చెలువరాయస్వామి

## బెళగావిలో టెరిటోరియల్ ఆర్మీకోసం పరీక్షలు :

## పెద్దఎత్తున యువకుల రాక :పోలీసుల లాఠీఛార్జీ

బెళగావి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి : బెళగావిలో ఆదివారం జరిగిన టెరిటోరియల్ ఆర్మీ సెలక్షన్స్ కోసం వేల సంఖ్యలో యువకులు హాజరుకావటంతో వీరిని నియంత్రించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. కేంద్ర ఆర్మీ విభాగం కర్ణాటకలోని 16జిల్లాల యువకులను టెరిటోరియల్ ఆర్మీలో చేర్చుకునేందుకు ఇవాళ బెళగావి సిపి ఎడ్యుకేషన్ సంస్థ ఆవరణలో జరిగిన సెలక్షన్స్‌లో యువకులు చొచ్చుకుపోవటంతో వీరిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీ ఝళిపించారు. ఆర్మీ సెలక్షన్స్ కోసం 30వేల మంది యువకులు పాల్గొన్నారు. టెరిటోరియల్ ఆర్మీ ర్యాలీ కి హాజరైన యువకులకు అక్కడి మిలటరీ స్కూలు ఆవరణలోను సర్కారు కాలేజి మైదానంలోను దైహిక పోటీ పరీక్షలు ఎత్తు కొలవడం పరీక్షలు నిర్వహించారు. లాఠీఛార్జీతో బెదిరిన యువకులు అక్కడ నుంచి పరుగులు తీశారు.

## కర్ణాటకలో నేటితో ముగియనున్న అసెంబ్లీ ఉప ఎన్నికల బహిరంగ ప్రచారం :

బెంగళూరు, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో సోమవారం సాయంత్రానికి మూడు అసెంబ్లీ ఎన్నికల్లో బహిరంగ ప్రచారానికి తెరపడనుంది. పాత మైసూరు ప్రాంతంలో తన మనవడికి రాజకీయ పట్టాభిషేకం చేయాలన్న ధృఢ సంకల్పంతో ఉన్న దళపతి దేవెగౌడ ఈసారి మనవడిని చెన్నపట్టణ ఉప ఎన్నికల కదనరంగంలో గెలిపించుకునేందుకు అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నాలుగురోజులపాటు క్యాంపు వేశారు. తన 62సంవత్సరాల సుదీర్ఘమైన రాజకీయ జీవిత అనుభవాన్ని మనవడిని గెలిపించుకునేందుకు దేవెగౌడ 92 సంవత్సరాల వయస్సులో రాజీలేకుండా ప్రచారం చేశారు. గతంలో జరిగిన మండ్యలోక్‌సభ ఎన్నికలు రామనగర విధానసభ ఎన్నికల్లో నిఖిల్ కుమారస్వామి తరపున దేవెగౌడ ప్రచారం చేయకపోవటంతోనే ఓటమి పాలయ్యాడని స్వయంగా నిఖిల్ తాతపైన ఆగ్రహం వ్యక్తం చేయటంతో ఈసారి దేవెగౌడ తన మనవడికి చెన్నపట్టణాన్ని కానుకగా ఇచ్చేందుకు పథకం ప్రకారం ప్రచారం జరిపారు. బళ్లారి జిల్లా సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి దూకుడుకు కళ్లెం వేసేందుకు బిజెపి తన పాతకాపు గాలి జనార్ధనరెడ్డిని నమ్ముకుని బంగారు హన్మంతును బరిలోనికి దింపింది. ఈయన్ని గెలిపించే బాధ్యత రెడ్డిభుజస్కం దాలపైన కమలం పార్టీ పెట్టింది. ఇక్కడ సిట్టింగ్ ఎంఎల్ఎ తుకారం తన భార్య అన్నపూర్ణ నుబరిలోనికి దింపి మరోసారి గెలవాలనే వ్యూహంలో ఉన్నారు. ఈయనకు మంత్రి సంతోష్ లాడ్ సహకారం లభించటంతో మరోసారి ఇక్కడ గెలుస్తామని చెబుతున్నారు. ఇక శిగ్గావి అసెంబ్లీ సీటులో తన కుమారుడికి బిజెపి ఇప్పించుకున్న బసవరాజ బొమ్మాయి ఇక్కడ మరోసారి గెలిచేందుకు హిందుత్వ ఓట్లను నమ్ముకుని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్‌పఠాణ్ మైనారిటీ బీసి దలిత ఓట్లను నమ్ముకుని ప్రచారం చేస్తున్నారు. బహిరంగ ప్రచారం పూర్తి కానుండటంతో ప్రధానపార్టీల నాయకులు రాజధాని బెంగళూరుకు తిరుగు ప్రయాణం కానున్నారు.

## ఓటమి భయంతో సిద్ధరామయ్య నాపై కోవిడ్ అక్రమాలు కేసు పెడుతున్నారు :యడ్యూరప్ప ఆరోపణలు

హుబ్బళ్లి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి :కర్ణాటకలో ఈనెల 13న జరిగే మూడు అసెంబ్లీ సీట్ల ఉప ఎని ్నకల్లో ఓటమి చెందుతామనే భయం చేత సిఎం సిద్దరామయ్య నాపైన కోవిడ్ అక్రమాల కేసు బనాయించేందుకు ప్రయ త్నిస్తున్నారని మాజీ సిఎం యడ్యూరప్ప ఆరోపించారు. ఆయన ఆదివారం హుబ్బళ్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బళ్లారి జిల్లా సండూరు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని సిఎంనాలుగు రోజు లపాటు సండూరులో మకాం వేశారు. ఎవరెన్ని చెప్పినా ఈసారి సండూరు సీట్లో బిజెపి గెలవటం ఖాయమని చెప్పారు. శిగ్గావి సీటుకోసం సిద్దరామయ్య మూడురోజులు కాళ్లు అరిగేలా తిరిగారు. ఇక్కడ ఓటర్లు మళ్లీ బిజెపి అభ్యర్థినే గెలిపిస్తారని అన్నారు. మూడు సీట్లలో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామీద కోవిడ్ 19 అక్రమాల కేసు అంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి ఆరోపణలకు భయపడబోనని అన్నారు. మూడు చోట్ల బిజెపి అభ్యర్థులు గెలుస్తారని అన్నారు.



హుబ్బళ్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడిన యడ్యూరప్ప.

## అసమర్థ ముఖ్యమంత్రితో రాష్ట్ర ప్రజల బేజారు

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బి.వై.విజయేంద్ర

బళ్లారి, నవంబర్10, ప్రభాతవార్త; గతంలో ఎన్నడూ కనివినీ ఎరుగని రీతిలో ఒక అసమర్థ ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని, సీఎం సిద్ధరామయ్య పట్ల రాష్ట్ర ప్రజలు బేజారుతో ఉన్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర ఆరోపించారు. సందూరు క్షేత్రం తోరణగల్‌లో ఆదివారంనాడు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. అనేకసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన సిద్ధరామయ్య సీనియర్‌గా ఉన్నా అసమర్థుడిగా రాష్ట్ర ప్రజల దృష్టిలో పడ్డారని, గత సంవత్సర కాలంలో ఉన్న ప్రజాభిమానం కూడా కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్రంలోని మూడు క్షేత్రాల ఉప ఎన్నికల్లో ఎన్‌డీయే అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని, ప్రతి క్షేత్రంలోనూ ప్రచారంలో తాను పాల్గొన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమయ్యిందన్నారు. ఈసారి సందూరులో బీజేపీ అభ్యర్థి బంగారు హనుమంతు ఘన విజయం సాధిస్తారని చెప్పారు. కోవిడ్‌లో పీపీ కిట్‌ల కొనుగోలు కేసును కాంగ్రెస్ ప్రస్తావన చేస్తున్నదని, తమపై ఉన్న కేసుల్ని కప్పి పుచ్చుకునేందుకు తమ బీజేపీపై ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. మాజీ సీఎం యడియూరప్ప, శ్రీరాములను కోవిడ్ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఫలించదని, ఈ కేసును తాము ఎలా ఎదుర్కోవాలో తెలుస ునని చెప్పారు. సిద్ధరామయ్య సీఎం పదవికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయకపోగా, తమ బీజేపీకి చెందిన నాయకులపై అనవసర కేసులు వేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌నాయుడు, మాజీ మంత్రి అరగ జ్ఞానేంద్ర, రేణుకాచార్య, గాలి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీ ఉమేష్‌జాదవ్, ఎమ్మెల్యే హరీష్‌పూంజా, ధీరజ్ మునిరాజు, చెన్నబసవన్నగౌడ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటనారాయణ

అమడగూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని కర్ణాటక సరి హద్దు ప్రాంతంలో ఎస్ఐ వెంకట నారాయణ ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మా ట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబం ధనలు తప్పనిసరిగా పాటించా లన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహ నాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకర మన్నారు. మద్యం సేవించి వాప ానం నడపరాదన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా రవాణా చేసినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర, విజయ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **SHEIKH ASLAM SAHEB** (old name) S/o. SHAIK ABDUL KHADER, D.No. 8-357-1A, Sing Street, Near Gulzarpet, Anantapur, Anantapur Dist. A.P. State - 515 001, have changed my name to **SHAIK ASLAM SAHEB** for all future purposes.

# యస్వీ డిగ్రీ కళాశాలలో రజతోత్సవం




రజతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త**

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల 1999లో స్థాపించినప్పుడు 111 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 3000 మందికి చేరిందన్నారు. దీనికి కారణం మేము విద్యార్థులకు నాణ్యమైన విద్యను, కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యపకులచే బోధనం అందించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. అంటే ఇందులో ప్రతి ఒక్కరూ అంకిత భావం, కృషి, పట్టుదల ఒర్పు సహనంతోనే సాధ్యమైందన్నారు. ఈ ప్రయా ణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి.ప్రసాద్ మాట్లా డుతూ.. కళాశాలలో వివిధ విభాగాలు, సాధించిన విజయాలు, కార్య క్రమాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది:గా పాల్గొన్న టువంటి యస్కేయూ యూనివర్సిటీ రెక్టార్ డా.జి.వెంక టనా యుడు, విద్యార్థులు ప్రస్తుతం వాస్తవ ప్రపంచ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు నిరంతరం సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ముందుకె ళ్లాలన్నారు. మన మెదడు మంచికంటే చెడుకి ఎక్కువ ఆకర్షిస్తుం దన్నారు. అనంతరం పూర్వ ప్రిన్సిపాల్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన ఇసపాల్ డా.వై.మధుసూధనరెడ్డి, డాక్టర్ కె.సరిత, సొసైటీ ట్రెజరర్ రామసుబ్బమ్మ, సెక్రెటరీ సి.సైజన్య, ఇసి మెంబర్ హిమబిందు, మాజీ ఫిజికల్ డైరెక్టర్ కె.కొండారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి .శ్రీనివాసులు, ఏఓ శ్రీనాథ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరిన జర్నలిస్టులు

అనంతపురం కల్చరల్, నవంబర్ 10 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కొడిమి జర్నలిస్టు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. అనంతపురంలోని ఆమె నివాసంలో ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టు కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలను సీనియర్లు, అర్హులైన వారికి కేటాయించాలనిఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే పట్టాలు పొంది రికార్డులో నమోదు కాని వారి వివరాలను గ్రామండ్ రికార్డుల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. అక్రమంగా స్థలాలు పొందాలని చూస్తున్న వారి చర్యలను నివారించాలని ఆక్రమణల తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన వారికి కాలనీలో పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు రమణ, శ్రీరాములు, రామచంద్ర, ఏపియు డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ట్రెజరర్ చౌడప్ప, పలువురు కెమెరా మెన్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## టిడిపి సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయండి
### - రూ.100తో 5 లక్షల ప్రమాదబీమా సౌకర్యం - మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండ పంలో ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పల్లె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ కార్య కర్తకు ఇలాంటి పథకం అమలు చేయలేదన్నారు. ఒక్క తెల ుగుదేశం కుటుంబ సభ్యులకే కుటుంబ భరోసా అని, భవిష్యత్తులో సభ్యత్వం వుంటేనే పదవులు వుంటా యన్నారు. కేవలం 100 రూపాయలు చెల్లిస్తే 5 లక్షల రూపాయల వరకు ప్రమాదబీమా సౌకర్యం వుంటుందన్నారు. ఇందులో పార్టీ ఎలాంటి రాజీపడ దన్నారు. 100 రూపాయలకే 5 లక్షల ప్రమాదబీమా కల్పిస్తున్న పార్టీ ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని సగర్వంగా చాటిచెప్పవచ్చున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 15000 సభ్యత్వాలు నమోదు చేశారని ఇది లక్ష సభ్యత్వాలు నమోదు చేసే విధంగా లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించా రు. టిడిపి కార్యకర్తలకు టిడిపి సభ్యత్వ కార్డు రక్షణ కార్డులాం టిదన్నారు. ఇకపై సభ్యత్వం వుండి పార్టీకి పనిచేసిన కార్యకర్తకే తగిన గుర్తింపు వుంటుందని ఆయన పేర్కొన్నారు. సభ్యత్వ కార్డు వున్న వారు ప్రమాదశాత్తు మృతి చెందితే ప్రభుత్వం దహన సంస్కారాల కోసం 10 వేల రూపాయలు అందచేస్తుందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అగ్రభాగంలో నిలపాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోపా ల్‌రెడ్డి, ఏపియుఎఫ్ఐడిసి సభ్యులు కాలేనాయక్, ఎల్ఐసి నరసిం హులు, మాజీ జెడ్పిటిసి శ్రీని వాస్‌రె డ్డి, మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ కృష్ణమూర్తి, శ్యాంబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, టిఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు రామా ంజుల నాయుడు, కృష్ణారెడ్డి, దొడ్డం మూర్తి, రామచంద్ర, రాజారెడ్డి, గోవిందునాయుడు, ఈ శ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఐటిడిపి మం డల అధ్యక్షులు శ్రీనివాసులు, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, మైనార్టీ సంఘం సీనియర్ నాయకులు దస్తగిరి, దొడ్డం అశోక్, మాజీ ఉపసర్పంచు కె.వెంకటరమణ, పద్మనాభం, భజంత్రి మూర్తి, రామానాయక్, మండల డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

## గుండెపోటుతో టిడిపి కార్యకర్త శివ మృతి
### - పరామర్శించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, నవంబర్ 10, ప్రభాతవార్త : మండల కేంద్రం బీసి కాలనీలో టిడిపి కార్యకర్త హమాలీ గంగాధర్ కుమారుడు శివ(30) ఆదివారం గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునా థరెడ్డి శివ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న శివ కుటుంబాన్ని ఓదార్చారు. తాను అండగా ఉంటా నని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. శివ చిన్న వయసులో గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. అనంతరం కొంత మేర ఆర్థిక సాయం చేశారు. పల్లె వెంట జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, నాయకులు నిజాం, మండోజి ఆరీఫ్‌ఖాన్, బొద్దు జయన్న, సాదీ నాగరాజు, తౌఫిక్ ఖాన్, ఖాజీ సాదిక్ వలి, జౌళి బాబా, లక్ష్మినారాయణరెడ్డి, మస్తానమ్మ, అఖిలా, జ్యోతితో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె

## చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు - డిఎస్‌పి

యల్లనూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని అనంతపురం రూరల్ డిఎస్‌పి టి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన బొప్పేపల్లి, తిమ్మంపల్లి, గొడ్డుమర్రి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో డిఎస్‌పి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా జీవించాలన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని బాగా చదివించుకుని మంచి ప్రయోజకులుగా తీర్చి దిద్దాలన్నారు. మట్కా, పేకాట వంటి వాటికి దూరంగా వుండాలన్నారు. అలాగే రౌడీషీటర్లు, ట్రబుల్‌మాంగర్స్ గ్రామాల్లో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా వుండాలన్నారు. అలా కాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే తమదైనశైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని డిఎస్‌పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సత్యబాబు, ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకటేశ్వర్లు

## వడ్డే ఓబన్న జీవితం భావి తరాలకు స్ఫూర్తి దాయకం
### - విగ్రహావిష్కరణలో కందికుంట

కదిరి, నవంబర్ 10 ప్రభాతవార్త

వడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఖాద్రి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే కందికుంట చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఆయన వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శ మన్నారు. విగ్రహం అంటే పోరాటం, సంకల్పం, వడ్డెర కులస్తుల ఎదుగుదలకు స్ఫూ ర్తిగా అభివర్ణించారు. వడ్డెర కులస్తులు ఎప్పుడూ టిడిపి వెంటనే ఉన్నారని, గతంలో తాను ఎ మ్మెల్యేగా పోటీ చేసినప్పుడు వడ్డెర కులస్తులు పోటీ చేసినప్పటికీ తనను శాసనస భ్యునిగా గెలిపించారని గుర్తు చేశారు. తెలుగుద శం పార్టీ తాను వడ్డెర కులస్తులకు ఎప్పుడు రుణపడి ఉంటామని, అన్ని వర్గాలకు చెందిన బిసిలు ఐక్యతగా అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని కోరారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర కులస్తులకు రెండు నెలల కాలంలోనే కమ్యునిటీ హాల్‌ను నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు అంజినప్ప, జెవి.రమణ, ఖాద్రి వడ్డెర సంఘం అధ్యక్షులు గంగ య్య, సైరాపురం రమణయ్య, సంపంగి గోవర్దన్, రమేష్, ఉమ్మడి అనంత పురం జిల్లా నుంచి పెద్ద ఎత్తున వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

## 15న జ్వాలాతోరణ కార్యక్రమం

తాడిపత్రిటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరించుకుని తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఈ నెల 15వతేదీ శుక్రవారం సాయంత్రం జ్వాలాతోరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు, కమిటీ వారు తెలిపారు. ఇందులో భాగంగా జె.సి కుటుంబం ఆధ్వర్యంలో సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు మ్యూజికల్ డ్యాన్స్ ఈవెంట్ మాధవ్ ఈవెంట్స్ నెల్లూరు వారిచే అతిపెద్ద మ్యూజికల్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు. అదేవిధంగా రాత్రి 7 గంటలకు క్రాకర్స్ షో నిర్వహించనున్నారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు తెలియచేశారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

## ముస్లిం మైనార్టీ మత పెద్దలకు మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

మైనార్టీ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు, మత పెద్దలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు వరకు ముస్లిం మైనార్టీలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు, హజ్‌హౌస్, సబ్సిడి రుణాలు, దుల్హన్ పథకం, రంజా న్‌తోఫా, కుట్టు మిషన్లు, మసీదుల మరమ్మత్తులకు ఆర్థిక సాయం, తదితర సంక్షేమ పథకాలకు అనేకం అమలు చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో హజ్ యాత్రికులకు లక్ష ఆర్థిక సాయం, మసీదుల నిర్వహణకు 5వేలు, చంద్రన్న మదరస్సా, నవీన విద్యా పథకం కింద 185 మద రసాలలో 550 మంది విద్యా వాలెంటీర్ల నియా మకం, ఉర్దు భాషా పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం త్వరలోనే అమలులోకి రాను న్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. అంతేకాకుండా ఇద్గా, స్మశాన వాటికల కొరకు స్థలాలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## గాయిత్రీ కాలనీలోని రెండిళ్లలో చోరీ
### - నగదు విలువైన ఆభరణాల అపహరణ - పోలీసులు గస్తీని ముమ్మరం చేయాలంటున్న ప్రజలు

పామిడి, నవంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని గాయిత్రీకాలనీకి చెందిన ఓ అపార్టు మెంటులో రెండిళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి నగదు విలువైన ఆభరణాలను అపహరించిన సంఘటన ఆదివారం వేకువజామున చోటుచేసుకుంది. స్థా నికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాయిత్రీ కాలనీలోని నారాయణరెడ్డి అపార్ట్‌మెంటు మొదటి అంతస్తులో తరిమెల గ్రామీణ బ్యాంకులో ఉద్యోగి గురువరెడ్డి, మూడవ అంతస్తులో వ్యాపార ఓబుళరెడ్డి అద్దెకు ఉంట ున్నారన్నారు. గురువరెడ్డి, ఓబుళరెడ్డిలు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి బంధు వులను చూడటానికి వెళ్తూ ఇళ్లకు తాళాలు వేయటాన్ని పసిగట్టిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆయా ఇళ్లకు తాళాలను పగలగొట్టి ఓబుళరెడ్డి ఇంటిలోని హుండీని ధ్వంసం చేసి అందులోని దాదాపు రూ.30వేలు, గురువరెడ్డి ఇంటిలోని విలువైన ఆభరణాలను అపహరించారని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు చోరీకి గురైన ఇళ్లను పరిశీలించి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా రెండ్రోజుల క్రితం అక్కడి సమీప ప్రాంతాలలోని ఓ ఇంట్లో గుర్తు తె లియని వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేసినట్లు కాలనీ వాసులు తెలి యజేస్తు న్నారు. ఇళ్లకు తాళాలు వేశామంటే లూటీ తప్పదన్న అభద్ర తాభావం నెలకొందని పోలీ సులు రాత్రి సమయాల్లో గస్తీని చేపట్టకపో వటం కారణం గానే పట్టణంలో పలుచోట్ల చోరీలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేస్తూ చోరీలకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తులకు గుర్తించి కఠినంగా శిక్షిస్తూనే భవిష్యత్తులో చోరీలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చెల్లాచెదురుగా పడున్న దుస్తులు వస్తువులు

## మోసపూరిత విధానాలను వ్యతిరేకించండి - సిపిఎం నాయకులు

అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ చేస్తున్న ప్రజా పోరు యాత్ర ఈ రోజు ఒకటవ నగర కమిటీ పరిధిలోని శ్రీశ్రీ నగర్, గంగానగర్, జానకిరామ్ నగర్, హెచ్ఎల్‌సి కాలనీ అరుణోదయ కాలనీలలో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పోయి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన పాత విధానాలనే అమలు చేస్తున్నదని విమర్శించారు. కరెంటు చార్జీలను పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన చంద్రాబు ట్రూ ఆఫ్ చార్జీలు, ఇందన సర్దుబాటు చార్జీల పేరుతో యూనిట్‌పై 1:50 రూపాయి వరకు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నదని చెప్పారు. నిత్యవసర సరుకుల ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందిందని ఇది కూడా వ్యాపారులకు ఊడిగం చేసే ప్రభుత్వంలా ఉన్నదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14వ తారీఖున ఆర్డిఓ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా క ార్యక్రమం చేస్తున్నామని ఈ ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారా యణ, ప్రకాష్, వలీ, నగర కమిటీ సభ్యులు మసూద్, వెంకటేష్, జీవ, నూరుల్లా శాఖ కార్యదర్శిలు కుమార్, రామాంజినేయులు, రాఘవ, హరి, మోహన్, హాజీవలీ, నరసింహులు,నాగరాజు, షరీఫ్, చంద్ర వలీ అరుణో దయ కాలనీ ఐద్వా నాయకులు ఫక్రుణ్ణీ, లక్ష్మీ, సఫియా, ఫాతిమా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

## ఘనంగా జాతీయ ఉర్దూ సెమినార్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

ఉర్దూ భాష అభివృద్ధిలో భాగంగా కడప నగరంలోని ఎస్‌కె ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున జాతీయ ఉర్దూ సెమినార్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అంజుమన్ ఉర్దూ తరక్కి (అభివృద్ధి), సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్‌కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఉర్దూ భాష కవులు, రచయితలు సాహితీవేత్తలు ప్రజా, ఉద్యోగ మైనార్టీ సంఘాల నాయకులు తదితరలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లి రావడం జరిగింది. సెమినార్ చైర్మన్ సత్తార్ అధ్యక్షత వహించగా కన్వీనర్‌గా సయ్యద్ హిదాయతుల్లా కార్యక్రమాల నిర్వాహకునిగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జాతీయ ఉర్దూ సెమినార్ చీఫ్ ప్యాట్రెన్‌గా తెలుగు రాష్ట్ర మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నర సింహారెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన ్సిపాల్ సలీం భాషా, కాంగ్రెస్ నాయకులు నజీర్, తిరుపతి యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సత్తార్ సాహెబ్, ఎస్‌టియు నాయకులు ఇలియాజ్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్దికి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఉర్దూ భాష అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటన్నింటిని పరిష్కరించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా పరిష్కార మార్గాలు చేపడుతామని తెలిపారు.



సెమినార్‌లో పాల్గొన్న నాయకుల

## ఈఓగా చంద్రశేఖర్ సేవలు అమోఘం
### - బదిలీ ఈఓ చంద్రశేఖర్‌కు ఘన సన్మానం

పామిడి, నవంబర్ 10 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ అభివృద్ధికి ఈఓగా చంద్రశేఖర్ అందించిన సేవలు అమోఘం అని వైసీపీ నేత గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి పేర్కొన్నారు. పామిడి గ్రామ పంచాయితీ ఈఓగా విధులు నిర్వరిస్తూ బదిలీపై వెళ్లిన చంద్రశేఖర్‌ను ఆదివారం అనంతపురంలోని ఆయ న స్వగృహంలో కలిసిన గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి, వైసిపి శ్రేణులు ఘనంగాసన్మానించారు.

ఈ సందర్భంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు పదోన్నతులు బదిలీలు సర్వసాధా రణమే అంటూ ఈఓగా చంద్రశేఖర్ గ్రామ పంచాయితీ అభివృద్ధి పథంలో పరుగులు తీయించారని తెలియజేస్తూ ఆయన ఇక్కడ విధుల నుంచి రిలీవై వెళ్లటం బాధకరం అని అన్నారు. ఈఓ చంద్రశేఖర్ భవిష్యత్తులో మరింత ఉన్నతంగాఎదగాలని ఆకాంక్షించారు. ఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉద్యోగ రీత్యా పామిడితో మాకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఈ క్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అందించిన సహకారం మరువలే నిదని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకె ఓబులేసు, వైసీపీ శ్రేణులు కత్రిమల చంద్రశేఖర్‌రె డ్డి, ఈశ్వరరెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, బోయ రామచంద్ర, బోయ రమణ, నీలకంఠారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నగేష్ సాలెహా, రజాక్, హరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీ ఈఓ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి

## విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి - ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రమణారెడ్డి, రామాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టియు జిలా కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విఫ లమైందన్నారు. ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతోపాటు సమాం తరంగా తెలుగు, ఉర్దూ, కన్నడ మీడియంలను కూడా కొనసాగిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామా ంజినేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్య దర్శి జి.సూర్యుడు రాష్ట్ర కార్య దర్శి కె.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ ఫణి భూషణ్, శివయ్య ఆచారి, మ హ్మద్ రఫి, ఉపాధ్యాయ వాణి, కో కన్వీనర్ జి.కి షోర్, జిల్లా కార్యదర్శి జి.మల్లికార్జున, మం డల నాయకులు చంద్రశేఖర్ స్వామి, రామకృష్ణ, ఆర్‌కె. నాయుడు, నరసింహులు, కృష్ణ, రమేష్, వెంక టేష్, గంగాధర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




: మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

## మండల వ్యాప్తంగా గుంతల రోడ్డును మరమ్మత్తు చేయండి
### - సిపిఎం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గుంతలు పడ్డ రహదారులను మరమ్మత్తులు చేయా లని సిపిఎం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 8 నుంచి 14 వరకు ప్రజా సమస్యలకు సిపిఎం ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కల్లుమడి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులాపె రిగిన కం పచెట్లను, మధ్యలో గుంతలు పడిన రోడ్లను వారు పరిశీలించి వాహనాలకు పూర్తిగా ఇబ్బందిగా ఉందని, బడి పల్లల బస్సులకు సైతం చాలా ఇబబ ందిగా ఉందని వెంటనే అధికారులు స్పందించి గుమ్మేపల్లి నుంచి కల్లుమడి వరకు ఉన్న మెయిన్ రోడ్డును మరమ్మత్తు చేయాలని డిమా ండ్ చేశారు. శింగనమల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతు లను ఆదుకోవాలని వారు కోరా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ రామాంజినేయులు, కుళ్లా యిస్వామి, మునెప్ప, కేశన్న, నారా యణ, వెంకటరాముడు, కొండారెడ్డి, ఓబిరెడ్డి, శ్రీనివాసులు, సూర్యప్రకాష్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



రంధ్రం పడిన కల్వర్టు వద్ద సీపిఎం నేతలు